
నమస్తే తెలంగాణ
వాతావరణం
గరిష్ఠం 34.1°
కనిష్ఠం 21.6°

# మంచిర్యాల

ఆదివారం 30, జూలై 2017 ntnews.com ntmncl.com పేజీలు : 16

- ప్రభుత్వ విద్యాలయాల్లో అధునాతన సౌకర్యాలు
- యూనివర్సిటీ తరహాలో డిజిటల్ లైబ్రరీ, తరగతులు
- మెరుగైన విద్యాబోధన కోసం ల్యాబ్స్
- కేజీ టూ పీజీలో భాగంగా సర్కారు చర్యలు



డిజిటల్ బోర్డుపై తరగతులు

..9లో

# డిగ్రీ కాలేజీలకు కార్పొరేట్ హంగులు

# సాక్షి 24/7

మంచిర్యాల

మంగళవారం 8-8-2017


## ...నికి కృషి



...ఆధ్వర్యంలో
...ట్టారు. చేనేత
...న వారిని
...స్తులతో
...త వస్త్రాలను
...న్నాయి.



ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ కర్ణన్
ఎమ్మెల్యేలు దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య

గంటన్నరకు పైగా విద్యార్థుల ప్రదర్శనలు, నృత్యాలను ఎమ్మెల్యే చిన్నయ్య, కలెక్టర్‌లు ఆద్యంతం ఆసక్తిగా చూశారు. విజేతలకు విద్యార్థులకు కలెక్టర్ మెమొంటోలను అందజేశారు. పేపర్‌తో చేసిన రాఖీలను కలెక్టర్ ఆసక్తిగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ జాన్‌వెస్లీ, ఇన్‌చార్జి జిల్లా రెవెన్యూ అధికారి ప్రియాంక, జిల్లా క్రీడ




నృత్యం చేస్తున్న విద్యార్థులు

లు, యువజన సంక్షేమ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ కో–ఆర్డినేటర్ బీనారాణి, కో–ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ సీహెచ్.నారాయణరెడ్డి, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రచన, మహిళా, శిశు సంక్షేమ శాఖ జిల్లా ఆర్గనైజర్ అత్తి సరోజ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20 మంచిర్యాల
మంగళవారం ▪ 8-8-2017



చేనేత వస్త్రాలతో విద్యార్థుల ప్రదర్శన

# చేనేత దుస్తులు ధరిద్దాం

- కలెక్టర్ ఆర్వీ కర్ణన్ పిలుపు
- ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం
- ఆకట్టుకున్న వస్త్ర ప్రదర్శన
- అలరించిన ర్యాంప్ షో, క్యాట్ వాక్

◆ మంచిర్యాల టౌన్ 20

చేనేత దుస్తులను ధరించడం ద్వారా కార్మికులకు అండగా నిలవాలని కలెక్టర్ ఆర్వీ కర్ణన్ పిలుపునిచ్చారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన వేడుకలకు ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా చేనేత వస్త్రాలతో విద్యార్థినీవిద్యార్థులు చేసిన ర్యాంప్ షో ఎంతగానో ఆకట్టుకున్నది.




మాట్లాడుతున్న కలెక్టర్

# చేనేత దుస్తులు ధరిద్దాం

● కలెక్టర్ ఆర్వీ కర్ణన్ పిలుపు ● ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం ● ఆకట్టుకున్న వస్త్ర ప్రదర్శన



మాట్లాడుతున్న కలెక్టర్ కర్ణన్



మాట్లాడుతున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థినులు

మంచిర్యాల టౌన్ : చేనేత దుస్తులను ధరించి, కార్మికులకు అండగా నిలవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ పిలుపునిచ్చారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని

ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ చేనేత కార్మికులను ఆదుకోవడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా రూ. 113 కోట్లతో చీరలు

జాన్ వెస్లీ, జిల్లా ఇన్‌చార్జి రెవెన్యూ అధికారి ప్రియాంక, క్రీడలు, యువజన సంక్షేమ జిల్లా అధికారి శ్రీకాంత్‌రెడ్డి, ఇంటర్మీడియెట్ విద్య జిల్లా కోఆర్డినేటర్ బీనారాణి, కో ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్

్యామ్నాయ ఏర్పాట్లు
టి కోసం వ్యాపారుల ఎత్తులు
1.07 కోట్ల మేర ఆదాయం
లగింపునకు వచ్చే 30తో
షాపుల్లో హైచేపై



- గర్మిళ్ల

రక్ష ..9లో



నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 29.7°
కనిష్ఠం 23°

# మంచిర్యాల

మంగళవారం 8, ఆగస్టు 2017 ntnews.com ntmncl.com పేజీలు : 16




చేనేత దుస్తులతో విద్యార్థుల ర్యాంప్‌షో

# వస్త్ర ప్రదర్శన భళా

- జిల్లాకేంద్రంలో అట్టహాసంగా హ్యాండ్లూమ్ ఎక్స్‌పో
- ఆకట్టుకున్న ఫ్యాషన్ పరేడ్
- 'చేనేత'ను ఆదరించండి
- కార్మికులను ఆదుకోవాలి
- కలెక్టర్ ఆర్వీ కర్ణన్
- ఘనంగా చేనేత దినోత్సవం

..8లో

# చేనేతను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిది



## ★ పాలనాధికారి, ఎమ్మెల్యేలు

**మంచిర్యాల అర్బన్, న్యూస్‌టుడే:** జాతీయ చేనేత దినోత్సవాన్ని సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్‌చౌరస్తాలో ఏర్పాటుచేసిన ర్యాలీలో జిల్లా పాలనాధికారి ఆర్వీ కర్ణన్‌తో పాటు ఎమ్మెల్యేలు దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య పాల్గొన్నారు. అంబేద్కర్‌చౌరస్తా నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు సాగిన ర్యాలీలో విద్యార్థినులు, కార్మికులు, ఎమ్మెల్యేలు, అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన వేడుకలను అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ మనం ధరించే వస్త్రాలలో చేనేత దుస్తులు వాడినట్లయితే కార్మికుడికి నేరుగా లబ్ధి జరిగే అవకాశం ఉందన్నారు. కష్టపడి రోజుల తరబడి తయారుచేసిన వస్త్రాలు అమ్మితే కార్మికుడికి వచ్చేది కొద్దిపాటి లాభమేనని, అందుకే ప్రతి ఒక్కరు చేనేతను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేనేత కార్మికులను విస్మరిస్తే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి సంక్షేమం కోసం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయిస్తుందన్నారు. రాబోవు దసరాకు రాష్ట్రంలోని ఆడపడుచులకు చేనేత వస్త్రాలు అందించేందుకు రూ.113 కోట్లు మంజూరు చేసిందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లోని విద్యార్థులకు ఏకరూప దుస్తులను చేనేత వస్త్రాలనే ధరించేలా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు ఆయన తెలిపారు. చేనేత దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన, గేయాలు, నృత్యం, వస్త్రాలంకరణ పోటీల్లో గెలుపొందిన విజేతలకు అతిథులు బహుమతులను అందజేశారు. చేనేత రంగంలో అత్యధికంగా వస్త్రాలను ఉత్పత్తి చేసిన కార్మికులను అతిథులు శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డీఆర్వో ప్రియాంక, డీవైఎస్‌వో శ్రీకాంత్‌రెడ్డి, డీఈవో [illegible], స్త్రీ శిశు సంక్షేమశాఖ జిల్లా సమన్వయకర్త అత్తి సరోజ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. నారాయణరెడ్డి, రచన, తదితరులు పాల్గొన్నారు.



చేనేత కార్మికుడిని సన్మానిస్తున్న పాలనాధికారి, ఎమ్మెల్యేలు

## అలరించిన నృత్యప్రదర్శనలు, వస్త్రాలంకరణ పోటీలు

చేనేత దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన వేడుకలో మంచిర్యాల పట్టణంలోని పలు జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. దేశభక్తి, గ్రామీణ నేపథ్యంతో కూడిన గీతాలపై విద్యార్థులు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చేనేత వస్త్రాలంకరణ పోటీల్లో యువతీ, యువకులు తమదైన శైలిలో ర్యాంపువాక్ చేస్తూ ఆహుతులను ఆకట్టుకున్నారు.










చేనేత వస్త్రాలంకరణ ప్రదర్శనలు ఇస్తున్న విద్యార్థులు

నృత్య ప్రదర్శనలు ఇస్తున్న విద్యార్థులు



EDS
Communication
B.Tech &
only office work
10th
8960772
8000






చేనేత దుస్తులుధరించి ర్యాంప్‌షోలో పాల్గొన్న విద్యార్థులు



చేనేత దుస్తుల గురించి తెలియజేస్తూ విద్యార్థుల నృత్యం



చేనేత కార్మికులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే చిన్నయ్య, కలెక్టర్ కర్ణన్, డీఆర్వో ప్రియాంక, ఐసీడీఎస్ ఆర్గనైజర్ సరోజ

- 'చేనేత'ను ఆదరించండి
- కలెక్టర్ ఆర్వీ కర్ణన్
- కార్మికులను ఆదుకోవాలని పిలుపు
- జిల్లాకేంద్రంలో అట్టహాసంగా హ్యాండ్లూమ్ ఎక్స్‌పో

# వస్త్ర ప్రదర్శన భళా

మంచిర్యాల స్పోర్ట్స్: జిల్లాకేంద్రంలో సోమవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నేసిన వస్త్రాలను కొనుగోలు చేసి కార్మికులను ఆదుకోవాలని కలెక్టర్ ఆర్వీ కర్ణన్ పిలుపునిచ్చారు. జిల్లా యువజన, క్రీడా శాఖ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదట బెల్లంపల్లి చౌరస్తా నుంచి కళాశాల దాకా విద్యార్థులు ర్యాలీ తీశారు. ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, ఐసీడీఎస్ ఆర్గనైజర్ అత్తి సరోజ, డీఆర్వో ప్రియాంకతో కలిసి కలెక్టర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కార్మికులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తున్నదన్నారు. మనమంతా ఆ వస్త్రాలను కొనుగోలు చేస్తే చేనేతను ఆదుకున్నట్లేనని చెప్పారు. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ చేనేతకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందన్నారు. కార్మికుల కష్టాలు తీర్చేందుకు సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. చేనేత వస్త్రాలను సర్కారు హాస్టళ్లు, పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులకు కొనుగోలు చేసి అందజేస్తుందన్నారు. అలాగే ...సిన చీరలను బతుకమ్మ పండగ కానుకగా ...చ్చేందుకు ప్రభుత్వం ఏర్పాట్లుచేస్తోందని గుర్తు ...రు. అనంతరం చెన్నూర్ చేనేత కార్మికులను సందర్భంగా కలెక్టర్ ఆర్వీ కర్ణన్, ఎమ్మెల్యే చిన్నయ్య, అధికారులు ఘనంగా సన్మానించారు. అలరించిన ర్యాంప్ షో చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. చేనేత వస్త్రాలు ధరించి చేసిన ర్యాంప్‌షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్మికుల కష్టాలను తమ ఆటాపాటల రూపంలో చేసిన ప్రదర్శనలు ఆలోచింపజేశాయి.

## విజేతలకు బహుమతులు

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ, జూనియర్ కళాశాలల విద్యార్థులకు సోలో సాంగ్స్, గ్రూప్ సాంగ్స్, సోలో డ్యాన్స్, గ్రూప్ డ్యాన్స్, ఉపన్యాస పోటీలు, స్లోగన్స్ రైటింగ్, పెయింటింగ్, వ్యాసరచన, రాఖీల తయారీ, తదితర పోటీల్లో గెలిచిన వారికి కలెక్టర్ ఆర్వీ కర్ణన్, ఐసీడీఎస్ రెండు జిల్లాల ఇంచార్జ్ అత్తి సరోజ, డీఆర్వో ప్రియాంక బహుమతులు అందజేశారు. విద్యార్థులకు జ్ఞాపికతో పాటు నగదు బహుమతులు ఇచ్చారు. కార్యక్రమంలో డీవైఎస్‌వో శ్రీకాంత్‌రెడ్డి, డీఐఈవో బీనారాణి, డీఆర్‌డీవో వెంకట్, డీటీడీవో గంగారాం, సోషల్ వెల్ఫేర్ డీడీ సత్యవర్ధన్, సాక్షార భారత్ జిల్లా ఇంచార్జ్ పురుషోత్తంనాయక్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రచన, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జై కిషన్‌ఓజా, యువజన సంఘాల కో ఆర్డినేటర్ సంతోష్ పాల్గొన్నారు.



చేనేత దుస్తులు ధరించి ర్యాంప్‌షోలో పాల్గొన్న విద్యార్థులు












చేనేత దుస్తులతో విద్యార్థుల ర్యాంప్‌షో



మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్వీ కర్ణన్







